బాలమిత్ర

గచ్చకాయలు

ప్రక్కన చూపిన విధముగా గళ్ళను గీసి,
ఒక బెచ్చు (చిల్ల పెంకు)ను విసిరి,
ఆ గళ్ళలో కుంటుతూ దాటి
బెచ్చును తీసుకోవాలి.
కాలు క్రింద మోపితే ఓడినట్లే.



ఒకటీ ఓ చెలియా!
రెండూ రోకళ్ళు;
మూడూ ముచ్చిలుకా,
నాలుగూ నందన్నా;
అయిదుంబేడల్లు,
ఆరుంజువ్వాజీ;
ఏడూ యెలమంద,
ఎనిమిది మనమంతా;
తొమ్మిది తొక్కొచ్చు,
పది పంట చేను;

కాళ్ళాగజ్జె...

కాళ్ళాగజ్జె, కంకాలమ్మా,
వేగూచుక్కా, వెలగా మొగ్గ,
మొగ్గా కాదు, మోదుగ నీరు,
నీరూగాదు, నిమ్మలబావి,
బావీ కాదు, గోరింటాకు (కూర),
ఆకూగాదు, గుమ్మడిపండు,
పండూగాదు, పాపడిమీసం,
లింగూలిటుకు, పందిమాల్ని పటుకు,
రాజుగారింట్లో యేముందంటే,
పువ్వో, మొగ్గో పుచ్చుకుంటే దెబ్బ,
కాల్దీసి కడగాబెట్టు.

గుడుగుడు కుంచం

గుడుగుడు కుంచం గుండేరాగం,
పాముల పట్నం పడిగేరాగం,
చిన్నన్న గుట్టం చిందులుతొక్కె
పెద్దన్న గుట్టం పెండ్లికి పోయె
నీ గుట్టం నీళ్ళకు బోయె
నా గుట్టం పాలకు బోయె